జీవితం కథ కాదు

"రఘురామ్‌గారూ, మిమ్మల్ని ఎడిటర్‌గారు పిలుస్తున్నారు!"

ఆ రోజు పోస్టులో వచ్చిన రచనల్ని ఫైల్ చేస్తున్న సబ్ ఎడిటర్ రఘురామ్ ప్రూఫ్‌రీడర్ చలపతిరావు గొంతు వినగానే ఫైల్ మూసి సీట్లోంచి లేచాడు. ఎడిటర్‌గారి కేబిన్ వైపు నడిచాడు. అదే సమయంలో ఎడిటర్ గారిని కలిసి వెలుపలికి వచ్చిన ప్రముఖ రచయిత గోపీనాథ్ రఘురామ్‌ని చూసి పలకరింపుగా నవ్వాడు. బదులుగా తనూ నిశ్శబ్దంగా నవ్వాడు రాఘురామ్.

ఎడిటర్ వామనరావుగారు చాలా నిరాడంబర వ్యక్తి. ఎంతో స్నేహశీలి. ప్రతి ఒక్కరినీ ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తుంటారు. అందుకే ఆయనంటే అందరికీ అంత గౌరవం.

కేబిన్ డోర్ కొద్దిగా తెరచి 'మే ఐ కమిన్ సర్!' వినయంగా అడిగాడు రఘురామ్.

ఆ వారం సంచికలో ప్రచురించవలసిన కథలను ఏరుతున్న ఎడిటర్‌గారు ఫైల్లోంచి తల ఎత్తకుండానే 'రావోయ్, రా!' అన్నారు తన సహజ శైలితో. లోనికి వచ్చాడు రఘురామ్.

'అలా కూర్చో!' - ఎడిటర్‌గారు.

కూర్చున్నాడు రఘురామ్.

ఎడిటర్‌గారు తన ముందున్న రచన నొకదానిని రఘురామ్‌కు అందిస్తూ దీన్ని ఇక్కడే చదివి, నీ అభిప్రాయం ఇప్పుడే చెప్పు! అన్నారు క్లుప్తంగా. అందుకుని చూశాడు రఘురామ్.

ప్రముఖ రచయిత గోపీనాథ్ రాసిన కథ అది.

కథ సాంతం చదివి ఆలోచనలో పడ్డాడు రఘురామ్. 'కథ బాగుంది. అద్భుతమైన శైలితో సాగింది. అదొక్కటే లోటు!' అనుకున్నాడు మనసులో.

'కథలో ముగింపును పాఠకుని వూహకు వదిలేశాడు రచయిత. దీనివల్ల కథ చదవిన పాఠకుడు చివర కొంత అసంతృప్తి ఫీలవుతాడేమోనన్న భావన రఘురామ్‌లో. కొద్దిగా మార్పు చేసి ముగింపు పలికితే బావుంటుందనిపించింది! ఆ విషయం ఎడిటర్‌గారితో చెప్పాలా, వద్దా? అన్న సందిగ్దం. ఎందుకంటే ఆ కథారచయిత సామాన్యుడు కాదు, చేయి తిరిగిన ప్రముఖ రచయిత! ఆయన రాసిన కథలో తాను మార్పును సూచించడం బాగుండదేమోనన్న భావన రఘురామ్‌లో.

ఇంతలో ఎడిటర్‌గారి పలకరింపు - 'ఏమోయ్, చదవడం అయిందా?' అంటూ. ఆయన తత్వం రఘురామ్‌కు బాగా తెలుసు. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడేవారిని ఆయన ఇష్టపడతారు.

సందిగ్దం నుండి బయటపడి తన అభిప్రాయాన్ని సూటిగా చెప్పాడు రఘురామ్. ఎడిటర్ గారు సాంతం విని, చిరునవ్వుతో "నీ వూహ కరెక్టేనోయ్. నాకూ అలాగే అనిపించింది. బాగా ఆలోచించి నువ్వే ఆ కథకో చక్కని ముగింపు

నివ్వు. గోపీనాథ్‌తో నేను మాట్లాడుతాలే. అన్నట్టు ఆ కథ ఇప్పుడు తయారవుతున్న సంచికలోనే రావాలి! అట్టే టైం లేదు" అన్నారు.

'అలాగే సర్!' చెప్పి ఆయనవద్ద శెలవు తీసుకుని బయటపడ్డాడు రాఘురామ్. టైం అయిదున్నర దాటడంతో స్టాఫంతా అప్పటికే వెళ్లిపోయారు. ఆఫీసుబాయ్ మాత్రమే వున్నా

వి.బి. నరసింహారెడ్డి

డు. తన టేబిల్ మీదున్న ఫైళ్లను సర్ది తనూ బయటపడ్డాడు రఘురామ్. బీసెంట్‌రోడ్‌లో కాసేపు అలా అలా తిరిగాక మెస్‌లో భోజనం చేసి ఇంటికి చేరుకున్నాడు.

మేడపైనున్న పోర్షను అది. తాళం తీసి, లైట్లువేసి, కిటికీ తెరిచాడు. యధాలాపంగా అతని దృష్టి ఎదురింటి డాబాపై పడింది. అక్కడ....

పండువెన్నెల్లో, పరువపు మైమరపుతో,



ప్రపంచాన్ని మరచి వూసులాడుకుంటున్న ఓ పడుచు జంట! వారు ఆ ఇంటి కొడుకు, కోడలు. ఈ మధ్యనే పెళ్లయింది. అతడు చాపపై వెల్లకిలా పడుకుని వుండగా ఆమె అతనికి అభిముఖంగా కూర్చుని ఏవో కబుర్లు చెబుతోంది.

అలా చూడ్డం సభ్యత కాదన్న స్పృహ మదిలో కలుగగానే పక్కకు తొలగి, దుస్తులు మార్చుకుని, పక్కపై వాలిపోయాడు రఘురామ్. మూసుకున్న కళ్ల ముందు గతం సినిమారీలులా తిరిగింది.

అపర్ణ జీవితంతో రఘురామ్ జీవితం ముడి పడిన శుభదినమది. ఆ రోజున తన సుందర మైన వూహలకు రెక్కలొచ్చాయని సంబరపడ్డాడు రఘురామ్. ఏ భేషజాలకు తావులేని గాఢ ప్రేమానుబంధాన్ని తమ మధ్య నెలకొల్పుకోవాలని కలలు కన్నాడు. అవధుల్లేని ఆనందంలో తేలియాడిన మధురక్షణాలవి!

అపర్ణ రఘురామ్ తన కథల్లో వర్ణించేంత అపరంజిబొమ్మ కాకున్నా ఆకట్టుకునే సాధారణ అందానికి ఆమెలో లోటులేదు.

ఆ మహానగరంలో ఓ రెండుగదుల అద్దె ఇల్లు వెదికి పట్టుకుని పెళ్లయిన వారానికి ఆమెతో కలసి జీవనయాత్రకు శ్రీకారం చుట్టాడు రఘురామ్.

రోజులు గడుస్తున్నాయి.

అపర్ణ కొద్దికొద్దిగా అర్థమవుతోంది రఘురామ్‌కు. తన మాట నెగ్గించుకోవాలనే పంతం ఆమెలో ఎక్కువ. ఆ విషయానికొస్తే అతని లోనూ కాస్త ఎక్కువే. అయితే నలుగురిలో తిరిగిన వాడు కనుక పరిస్థితినిబట్టి కొంత సర్దుకుపోవడం అలవాటు చేసుకున్నాడు. ఆమెకు అది అలవడలేదు. అపర్ణ చదువుకున్నదైనా నలుగురితో మెలిగే నేర్పు ఆమె స్వభావంలో తక్కువ. ముక్కుసూటితనమే ఎక్కువ. ఈ విషయాన్ని రఘురామ్ గ్రహించాడు. నెమ్మదిగా మార్చుకోవాలనుకున్నాడు.

కొత్త కాపురపు అనుభవాలు పెళ్లికి ముందు నాటి తన వూహలకు సరిపోలకున్నా ఊహకు. వాస్తవానికి మధ్య ఆ మాత్రం ఎడం సహజమే నని మనసును సమాధానపరచుకున్నాడు. మరింత మెరుగైన జీవితానందాన్ని అనుభవంలోకి తెచ్చుకునేందుకు అపర్ణను అపురూపంగా చూసుకోసాగాడు.

ఓ రోజు ఉదయాన్నే రఘురామ్ అమ్మగారు దిగారు.

'ఒరే రఘూ! నేనిక నీవద్దే వుండిపోతానురా' అన్నారు మరుసటి రోజు ఆఫీసుకు బయలుదేరుతున్న కొడుకుతో పార్వతమ్మగారు. జీవన పోరాటంలో అలసి సొలసిన వృద్ధురాలైన కన్నతల్లి 'నీ నీడన సేదదీరుతా'నంటే అక్కున చేర్చుకుని ఆదరించని కొడుకెవరుంటారు? తన జీవితాన్ని సఫలం చేసుకోవడానికి ఒక కుమారునికి అంతకు మించిన అవకాశం మరొకటి ఏముంటుంది?

రఘురామ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు తల్లి అలా అడిగినంతనే. తనను అల్లారు ముద్దుగా పెంచిన తల్లి, తను అపురూపంగా చూసుకునే భార్య వీరిరువురి సాన్నిధ్యంలో తన జీవితం హాయిగా గడచిపోతుందనిపించింది తనకి ఆ క్షణంలో. అయితే ఆ తరువాత వరుసగా జరిగిన సంఘటనలతో ఆ ఆనందమంతా ఆవిరైంది. అంతా తలక్రిందులైంది.

ఆ రోజు ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన రఘురామ్‌కు వాతావరణం గంభీరంగా మారి



పోయి కనిపించింది. అత్తాకోడలు ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా ముభావంగా వుంటున్న సంగతి అప్పటికే గమనించి వున్నా ఉద్యోగ బాధ్యతల ఒత్తిడితో అలసిపోయి ఇంటికి చేరుకునే రఘురామ్ ఆ విషయంపై శ్రద్ధ పెట్టలేక పోయాడు.

ఇంట్లో వాతావరణం ఆవేళ మరింత వేడెక్కింది. అమ్మ గాంభీర్యం. అపర్ణ చిరాకు ముఖం చూసి కలవరపడ్డాడు రఘురామ్. అప్రియమైనదేదో వినవలసి రావచ్చన్న ఆందోళన అతనిలో. ఎవరిని కదిపేందుకూ ధైర్యం చాలలేదు. విషయం ఎవరో ఒకరి ద్వారా అదే బయటపడుతుంది లెమ్మని ఎరగనట్టే వున్నాడు.

ఆ రాత్రి వంటిల్లు సర్ది, పడక గదిలోకి వచ్చినపుడు అపర్ణముఖం కాస్తంత ప్రశాంతంగానే కనిపించింది రఘురామ్‌కు. కాసేపటి తర్వాత అపర్ణ నెమ్మదిగా 'ఏమండీ, నేనోమాట చెబుతాను. కోపగించుకోరుగా?' అంది.

'ఏమిటో చెప్పు!' అన్నాడు రఘురామ్.

'నాకు బట్టలు వుతికే అలవాటు లేదు. మా పుట్టింట్లో చాకలివచ్చి ఇంటివద్దే వుతుకుతుంది. మీరూ చూశారుకదా!' అంది భర్తముఖంలోకి చూస్తూ.

'అవునవును చూశాను!' తలూపాడు రఘురామ్.

భర్త ముఖంలోని ప్రసన్నత గమనించి – 'మీవి, నావి అయితే ఎలాగోలా వుతకగలను. కానీ మీ అమ్మగారి ఏడుగజాల కాటన్ చీరను నేను ఉతకలేనండీ. నా చేతులు నొప్పెడతాయి! ఆ ఒక్క చీరను మాత్రం కింది పోర్షను వాళ్ల పనిమనిషిచేత ఉతికిద్దాం. ఏమంటారు?' అడిగింది అపర్ణ.

'అలాగే చేద్దాంకానీ, నేను ఆఫీసుకు వెళ్లాక ఇంట్లో ఏం జరిగిందసలు?' సావధానంగా అడిగాడు రఘురామ్.

ఉదయాన జరిగిందంతా చెప్పి, 'ఇందులో నా తప్పేమైనా వుందా చెప్పండి?' అడిగింది అపర్ణ బాధగా ముఖంపెట్టి. రఘురామ్ ఆలోచిస్తూ వుండిపోయాడు. కొన్ని క్షణాల మౌనం తర్వాత 'అమ్మ వచ్చి పదిరోజులైనా కాలేదు. మీ ఇరువురి మధ్యా అవగాహన కుదిరి సఖ్యత నెలకొనడానికి యీ సమయం చాలదు. అవగాహన కుదరకపోతే అపోహలు తలెత్తుతాయి. ఇవాళే ఆమెతో నీ ఇబ్బంది గురించి చెప్పి, ఆమె చీరను కొద్దిరోజులపాటైనా ఉతికి వుండాల్సింది. తరువాత నీ ఇబ్బంది గురించి నాతో చెబితే సరిపోయేది. ఇప్పుడేం జరిగింది? ఆమె నిన్ను అపార్థం చేసుకోవడానికి అవకాశం కలిగింది. అత్తాకోడళ్లమధ్య అపోహలు ఏర్పడడం ఎంతసేపు? నీవు తొందరపడ్డావు అపర్ణా!' అన్నాడు.

భర్త మాటలు అపర్ణకు రుచించినట్టులేవు. అతని ముఖంలోకి ఓ మారు తీక్షణంగా చూసి అటుతిరిగి పడుకుంది.

మరుసటిరోజు రఘురామ్ ఆఫీసుకు బయలుదేరేముందు మంచంపై అమ్మపక్కన కూర్చొని, 'అపర్ణకు బట్టలు ఉతకడం అంతగా అలవాటు లేదమ్మా, చాకలిని మాట్లాడుతానంది!' అన్నాడు.

పార్వతమ్మకు అభిమానం ఎక్కువ.

'నిన్నటిదాకా మీ బట్టలు మీరే వుతుక్కున్నారుగా. ఇపుడు మాత్రం చాకలి ఎందుకు? నా చీరను నేను ఉతుక్కోగలను!' అంది ఎటో చుస్తూ గంభీరంగా.

సంభాషణను మరి పొడిగించలేదు రఘురామ్.

వారం తర్వాత-

అపర్ణను తీసుకువెళ్లేందుకు వాళ్లన్నయ్య వచ్చాడు. 'అమ్మకు నిన్ను చూడాలని వుందట. వెంటబెట్టుకు రమ్మంది!' అన్నాడు వచ్చీరాగానే. మార్యాదకోసం 'బావగారూ, వీలుంటే తీసుకురండి!' చెప్పాడు రఘురామ్‌తో.

'నాకు వీలుపడదు. మీ చెల్లాయిని తీసుకెళ్లండి!' చెప్పాడు రఘురామ్. మరుసటిరోజు అపర్ణను తీసుకుని వెళ్లిపోయాడు వాళ్లన్నయ్య.

ఆ రోజు అదివారం.

బాల్కనీలో వాలు కుర్చీలో కర్చీని దినపత్రిక తిరగేస్తున్నాడు రఘురామ్. కింది పోర్షను అనసూయమ్మ వచ్చింది. పార్వతమ్మగారితో పిచ్చాపాటి కబుర్లు మొదలు పెట్టింది. కాసేపయాక రఘురామ్‌ని ఉద్దేశించి – 'అబ్బాయీ, నేనో మాట చెబుతాను... నీవు ఏమీ అనుకోనంటే!' అంది.

'పర్లేదు చెప్పండి!' అన్నాడు రఘురామ్.

'నీ భార్య మీ అమ్మను అలా వేరుచేసి చూడ్డం బొత్తిగా బాగోలేదు!' అంది. ఏం జరిగిందన్నట్టు చూశాడు రఘురామ్ ఆవిడ వంక.

'నీళ్లు తాగేకుండ, గ్లాసు, కంచం, తుడుచుకునే టవల్‌తోసహా అన్నీ మీ అమ్మకు విడిగా పెట్టిందట మీ ఆవిడ. నీకిది తెలుసో లేదో!' అంది అనసూయమ్మ.

శ్రీమతి అతి శుభ్రత గురించి, ఆమె పుట్టింటి అలవాట్ల గురించీ అప్పటికే రఘురామ్‌కు బోధపడి వుండడంతో ప్రశాంతంగానే – 'అపర్ణ పుట్టింట్లో ప్రతి ఒక్కరికీ ఎవరు వాడే వస్తువులు వారికి విడిగా వుంటాయి. బాల్యం నుండీ వచ్చిన అలవాట్లు ఒక్కసారిగా పోవు కదా? నాకు సైతం సబ్బు, టవల్‌తో సహా అన్నీ విడిగా వుంచింది. శుభ్రత పరంగా చూస్తే మంచిదే

కదా!' అన్నాడు భార్యను వెనకేసుకొస్తూ. పరాయివాళ్ల ముందు తన కుటుంబ విషయాలు చర్చించడం ఇష్టం లేదతనికి.

చోద్యం చూస్తున్నట్టుగా ముఖం పెట్టి వింది అనసూయమ్మ. పార్వతమ్మ కళ్లు దేనినీ చూడడం లేదు. ఆమె మనసు ఎక్కడో వుంది. అమ్మ మనసులో తన గురించి ఏమనుకుంటుందోనని కలత చెందాడు రఘురామ్ ఆమె ముఖంలోని నిర్లిప్తతను చూసి. అనసూయమ్మ మాటలకు తాను అలాకాక మరోవిధంగా కొంత లౌక్యంతో స్పందించి వుండాల్సిందన్న భావన కలిగింది. ఏదిఏమైనా అపర్ణ రాగానే క్లాసు తీసుకోవాలని గట్టిగా అనుకున్నాడు.

వారం తరువాత అపర్ణ పుట్టింటినుండి వచ్చింది. రాత్రి భోజనాలయ్యాక గదిలోకి వచ్చిన అపర్ణతో, అపర్ణా! నీవు కొన్ని విషయాలు తెలుసుకోవడం అవసరం!' అన్నాడు రఘురామ్. భర్త స్వరంలోని మార్పుకు కారణం వూహిస్తూ అర్థంకానట్టు చూసింది అపర్ణ.

కోడలిగా కొత్త చోటుకు వచ్చాక అక్కడి పరిస్థితులకు, అక్కడి వారి అలవాట్లకు అనుగుణంగా నీవూ కొంతైనా మారాలి. కొన్ని విషయాల్లోనైనా సర్దుబాటు ధోరణి అవలంభించాలి!' అన్నాడు రఘురామ్ అదే గంభీర స్వరంతో.

అపర్ణ విస్తుపోయింది.

'కొత్తచోటుకు వచ్చానా, ఇదే నా అసలు ఇల్లని స్వేచ్ఛగా వుంటున్నానే!' అంది.

క్షణం ఆగి 'మీరు చెప్పదలచుకున్నదేమిటో సూటిగా చెప్పండి!' అంది బాధగా ముఖం పెట్టి.

వాడుకునే ప్రతి వస్తువూ విడిగా వుంచితే వెలివేసిన భావన ఎవరిలోనైనా కలుగుతుంది.

తెలుగు కథానిక నూరేళ్ల సంబరాలు

తెలుగు కథానిక పుట్టి ఫిబ్రవరి, 2009 నాటికి వంద సంవత్సరాలవుతోంది. విజయనగరంలో గురజాడ అప్పారావుగారి చేతుల్లో రూపుదిద్దుకున్న 'దిద్దుబాటు' అనే కథానికతో ప్రారంభమైన 'తెలుగు కథానిక' అంచెలంచెలుగా ఎదిగి ఒక మహా వృక్షంగా మారి ఇప్పుడు నూరు వసంతాల పండుగ జరుపుకోబోతున్నది.

ఈ ఎదుగుదల సామాన్యమైనది కాదు. పాలగుమ్మి పద్మరాజుగారు రాసిన 'గాలివాన' కథానిక అంతర్జాతీయ కథానికల పోటీల్లో బహుమతి గెల్చుకుని తెలుగు కథానికకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఆ స్ఫూర్తితో ఎంతోమంది తెలుగు కథానికా రచయితలుగా మారిపోయారు. మరెందరో తెలుగు కథానిక అభిమాన పాఠకులయ్యారు.

ఇంతగా ఎదిగిన తెలుగు కథానిక ఇప్పుడు నూరు సంవత్సరాల పండుగ జరుపుకోబోతున్నది. హైదరాబాద్‌కి చెందిన శ్రీ వేదగిరి రాంబాబు తెలుగు కథానికా వికాస కంకణబద్ధులై ఇప్పటికి 23 జిల్లాల్లో కథానిక సదస్సులు నిర్వహించి, 'రాష్ట్రస్థాయి కథానిక' సదస్సుని గురజాడ వారి స్వస్థలమైన విజయనగరంలో నిర్వహించి, దానితోపాటు తెలుగు కథానిక వందేళ్ల పండుగను కూడా జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ పండుగ సంబరాలు ఫిబ్రవరి, 2009 రెండు, మూడు తేదీల్లో జరుగుతాయి. ఈ తెలుగు కథానిక నూరేళ్ల వేడుకల్లో మనందరం భాగస్వాములు కావడానికి అందరికీ ఇదే ఆహ్వానం.

ఇతర వివరాలకు శ్రీ వేదగిరి రాంబాబుగారిని (93913 43916) సంప్రదించవచ్చు.

కుటుంబాన్నంతా ఒకటిగా భావించే మా అమ్మ లాంటి పాతతరం వారిని అది మరింత బాధ పెడుతుంది. మా ఇంట్లో సబ్బు, టవలు వంటివి అంతా కలిసే వాడుకుంటాం. నీవు గిరిగీసుకు కూర్చోక కాస్త పట్టువిడుపుతో నడచుకోవాలి!' అన్నాడు రఘురామ్ కాస్త కఠిన స్వరంతోనే.

'అన్నీ విడిగా అమర్చుకోగలిగే స్తోమత నాకున్నపుడు నేను ఎందుకు నా పద్ధతులు మార్చుకోవాలి?' ఆవేశంగా ప్రశ్నించింది అపర్ణ.

'మధ్యతరగతి వాతావరణమున్న కుటుంబంలోకి కోడలిగా వచ్చావు కనుక మారాలి!' విసురుగా అన్నాడు రఘురామ్.

అపర్ణ పెంకిగా- 'నా వస్తువులు మా వాళ్లు నాకిచ్చిన డబ్బుతో కొనుక్కుంటాలెండి. ఇక ముందు నా కోసం మీరు అదనంగా ఒక్కపైసా ఖర్చుచేయనక్కరలేదు!' అంది.

'అంతేగాని, నీ ప్రవర్తన మార్చుకోనంటావ్?' రఘురాం స్వరం హెచ్చింది. అపర్ణా అదే స్థాయి స్వరంతో - 'సగం గ్లాసు నోట్లో పెట్టుకుని మంచినీళ్లు తాగడం మీకూ మీ అమ్మకూ అలవాటేమో కాని నాకు కాదు!' మా ఇంట్లో అంతా గ్లాసు ఎత్తిపట్టుకొని నీళ్లు నోట్లో పోసుకుంటారు. ఎవరి అలవాట్లు వారికుంటాయి. ఎవరు వాడుకునే వస్తువులు వారికి విడిగా వుండాల్సిందే!' అంది మొండిగా.

రఘురామ్ తలపట్టుకున్నాడు.

'అమ్మా, అపర్ణకు కాస్త శుభ్రత పట్టింపు ఎక్కువ. మనమే కాస్త సర్దుకు పోవాలి!' అన్నాడు రఘురామ్ మరుసటి రోజు తల్లికి నచ్చజెబుతూ.

'సర్దుకుపోక చేసేదేముంది? పెళ్లాం బెల్లం తల్లి అల్లం అయినపుడు' అంది పార్వతమ్మ. ఆమె కంఠంలో నిష్ఠూరం ధ్వనించింది.

ఆ రోజు ఆదివారం కావడం చేత రఘురామ్ తీరికగా వున్నాడు. తల్లి వ్యాఖ్యానానికి నవ్వుకుంటూ 'మీరిద్దరూ నాకు సమానమే నమ్మా!' అన్నాడు.

పార్వతమ్మ కొడుకు ముఖంలోకి తీక్షణంగా చూసింది.

'నిన్నగాక మొన్న వచ్చింది నీ భార్య. నిన్ను నవమాసాలూ మోసి, కని, పెంచి, నిన్ను ఇంతవాణ్ని చేసింది నేను! తల్లికి నీవిచ్చే గౌరవం ఇదేనట్రా?' - నిలదీసింది.

రఘురామ్ ప్రశాంతంగా 'అమ్మా పాతికేళ్లు వచ్చేదాకే తల్లి కొడుకు బాగోగులు చూసేది. ఆపై కడదాకా కనిపెట్టుకుని వుండేది భార్యే కదా! ఆ స్థానానికి ఇచ్చే విలువ దానికీ ఇవ్వాలి కదా?' అన్నాడు. నిర్భయంగా మాట్లాడే గుణం తల్లినుండే అబ్బింది రఘురామ్‌కు.

'అపర్ణా! నీవిపుడు కోడలిపాత్ర పోషిస్తుండవచ్చు. రేపెపుడో తల్లివి అవుతావు. ఆ తర్వాత అత్తగారివీ అవుతావు. ఏదైనా సందర్భంలో నీ కొడుకు నిన్నుకాక పెళ్లాన్ని వెనకేసుకొచ్చినా, కోడలు నీవు మెచ్చువిధంగా నడచుకోకపోయినా నీవు మాత్రం బాధపడవా? మా అమ్మను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు!' రాత్రి పడకగదిలో భార్యతో అన్నాడు రఘురామ్.

అపర్ణ మౌనం వహించిందేగాని ఏ సమాధానమూ ఇవ్వలేదు.

'హే భగవాన్! తల్లి, భార్య ఇద్దరూ నాకు కావాలి. వారి మధ్య సయోధ్య కుదిర్చి నన్ను ఒడ్డున పడెయ్ స్వామీ!' ఇష్టదైవాన్ని ప్రార్థించి నిద్రకు ఉపక్రమించాడు రఘురామ్.

ఆ శెలవు రోజున ఇంట్లో పెనుతుఫానే వచ్చింది. రఘురామ్ భయపడినంతా జరిగింది.

తీరిగ్గా దినపత్రిక చదువుతున్న భర్త వద్దకు అపర్ణ సుడిగాలిలా వచ్చి 'మీ అమ్మ చేసిన పనేమైనా బాగుందా?' అంది తీవ్ర స్వరంతో.

'ఏం చేసిందేమిటి?' అడిగాడు రఘురామ్ ప్రశాంతంగా.

'పెళ్ళికి ముందు నేను మీకు రాసిన ఉత్తరాన్ని పట్టుకెళ్ళి అనసూయమ్మకు చూపించింది!' – ఆగింది అపర్ణ.

అప్పటిదాకా బయట కూర్చుని వారి సంభాషణ విన్న పార్వతిమ్మగారు లోనికొచ్చి కొడుకుకు ఎదురుగా నేలపై కూర్చున్నారు. శాంతంగా కొడుకుతో 'నీ పెళ్లాం పెళ్లికి ముందు నీకు రాసిన ఒక ఉత్తరంలో 'మీ అమ్మను నా కన్నతల్లిలా చూసుకుంటాను అని రాసింది. అవునా? ఆ ఉత్తరం అప్పుడు నీవే నాకు చూపించావు. ఆ ఉత్తరంలో ఆ ఒక్కముక్కనే నేను చూశాను' అన్నాడు.

రఘురామ్ కొద్దిపాటి చిరాకుతో 'పెళ్లికి ముందు మేము రాసుకున్న ఉత్తరాన్ని పరాయి వాళ్లకు చూపితే ఎలాగమ్మా?' అన్నాడు. భార్య ముందు తల్లిని చిన్నబుచ్చడం సబబుకాదన్న స్పృహ ఆ సమయంలో అతనిలో కలుగలేదు.

దానికి ఆమె – 'అనసూయమ్మ మీకు పరాయిదానిలా కనిపించవచ్చుగానీ నాకు కాదు. ఆమె నాకు ఆప్తురాలు. నా కష్టసుఖాలు తెలుసుకుంటుంది. నేను ఆమెతో చెప్పుకుని ఊరట పొందుతాను' అంది.

వెంటనే అపర్ణ –

'మీ అమ్మ ఇంటివిషయాలన్నీ ఆవిడగారితో చెబుతోంది!' ఆరోపిస్తూ అంది.

'నీవు మాత్రం చెప్పలేదూ?' అప్పటివరకూ శాంతంగా మాట్లాడిన పార్వతమ్మగారు గయ్‌మని లేచారు.

తల్లి, భార్య ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పోట్లాడుకుంటుంటే మౌన ప్రేక్షకుడిలా చూస్తుండిపోయాడు రఘురామ్.

తన స్వప్నం చెదరిపోయినట్టు అనిపించిందతనికి. అంతులేని ఆవేదన కలిగింది. ఆ ఆవేదన ఆవేశంగా మారింది.

'ఇంటిలో సంపాదించి తెచ్చే మగాడిని నేనొకడిని వున్నాను. మీ మీ సమస్యలేమిటో నాతో చెప్పలేదు. నాకంటే మీ ఇద్దరికీ ఆ అనసూయమ్మే ఆప్తురాలు అయిందా? ఇద్దరి మధ్యా ఇంత పేచీ నడుస్తున్నా నాకు కొంచెమైనా తెలియదు. కానీ పక్కింటి అనసూయమ్మకు మాత్రం మన ఇంటి విషయాలన్నీ తెలుసు! ఆవిడా మీకు తిండి పెట్టేది?' ప్రశ్నించాడు రఘురామ్ తల్లినీ, భార్యనూ మార్చి మార్చి చూస్తూ.

అతనిలో ఆవేశం చల్లారలేదు.

'వుంటే కలిసిమెలసి వుండండి. లేదా ఇద్దరూ వెళ్లిపోండి!' చేతిలోని దినప్రతికను విసిరికొట్టి విసవిసా బయటికి వెళ్లిపోయాడు.

పెళ్లికి ముందు ఉత్తరాల్లో అపర్ణ చేసిన బాసలు, తన పెళ్లిచేసి కోడల్ని ఇంటికి తెచ్చుకునేందుకు అమ్మపడిన తాపత్రయమూ మనసులో మెదలుతుండగా... గమ్యం తెలియని బాటసారిలా ఎక్కడెక్కడో తిరిగి చాలాసేపటి తరువాత ఇంటికి చేరుకున్నాడు.

అపర్ణ తన సూట్‌కేస్ సర్దుకుంటూ కనిపించింది. అరగంట తర్వాత చేతిలో సూట్‌కేస్‌తో

వచ్చి 'నేను మా ఇంటికి వెళుతున్నాను' అంది ముక్తసరిగా. 'ఇదే నీ ఇల్లని' ఆమెకు చెప్పాలని పించింది ఒక్క క్షణం రఘురామ్‌కు. కానీ ఆమె వినిపించుకునే స్థితిలో వున్నట్లు కనిపించలేదు. అది గ్రహించి – 'రేపటి వరకూ ఆగు, నేను వచ్చి దిగబెడతాను' అన్నాడు వెళ్లడానికి వీల్లేదని అడ్డుపడేకంటే యీ పరిస్థితుల్లో ఆమెను కొద్ది రోజులు పుట్టింట్లో వుండనివ్వడమే మంచిదని పించిందతనికి.

అయితే అపర్ణ – 'నేను పసిపాపనుకాను ఒంటరిగానే వెళ్లగలను!' అంటూ విసురుగా సమాధానమిచ్చి విసవిసా బయటికి నడిచింది.

పాంటూ, షర్టూ వేసుకుని ఆమె వెనకే వెళ్లాడు రఘురామ్. భార్యను జాగ్రత్తగా బస్సు ఎక్కించి పంపేందుకు.

ఆకాశంలో మబ్బులు దట్టంగా కమ్ముకుని కనిపించాయి. వడివడిగా అడుగులు ముందుకు వేశాడు అపర్ణను అందుకునేందుకు.

అపర్ణ పుట్టింటికి వెళ్లి వారం రోజులైంది.

కోడలు లేక బోసిపోయి కనిపిస్తున్న ఇంటిని, దిగులుతో గడ్డం పెంచుకుని తిరుగుతున్న కొడుకునీ చూస్తుంటే పార్వతమ్మగారికి చింతగా వుంది. ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చారు.

ఆ సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన కొడుకుతో – 'నేను అన్నయ్య వద్దకు వెళ

24-11-08 న హైదరాబాద్ – సుందరయ్య నిలయంలో ఇస్మాయిల్ మిత్రబృందం, మానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సభలో సి. మోహన్‌కి ఇస్మాయిల్ అవార్డ్, పదివేల నూటపదహారు రూపాయల నగదును, జొన్నలగడ్డ వెంకటేశ్వరశాస్త్రిని సి.పి. బ్రౌన్ అవార్డ్, పదివేల నూట పదహారు రూపాయల నగదుతో సత్కరిస్తున్న ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, ఆచార్య వెన్నెలకంటి ప్రకాశం. చిత్రంలో రఘుశ్రీ, ధర్మారావు, జితేంద్రబాబు, ముకుందరావు ఉన్నారు.

తానురా, రేపు ఉదయం రైలు ఎక్కించు' అన్నారు.

'అమ్మా నువ్వూ వెళతావా?' బాధగా అన్నాడు రఘురామ్.

'ఈ పరిస్థితుల్లో తప్పదురా. కొంతకాలం అన్నయ్య వద్ద వుంటాను. నీవు ఆదివారం వెళ్లి అపర్ణను తెచ్చుకో. మనసులో దానిపై కోపం వుంచుకోకు. చిన్నపిల్ల! నిదానంగా తెలుసుకుంటుందిలే. అయినా నా తప్పూ కొంత వుంది. జరిగింది తలచుకుంటూ బాధపడకు. పరిస్థితులు కుదుటపడ్డాక మళ్లీ వచ్చి నీవద్దే కొన్నాళ్లుంటాలే!' ఓదార్పుగా అన్నారు పార్వతమ్మగారు.

మరుసటి రోజు ఉదయం అమ్మను రైలు ఎక్కించేందుకు స్టేషన్‌కు వెళ్లాడు రఘురామ్. బోగీలో సీటు చూపించి ఆవిడ కూర్చున్నాక తను దిగి కిటికీ వద్ద నిలుచున్నాడు.

ఎంతో బాధగా వుంది. తనవద్దే వుండిపోవాలని వచ్చిన అమ్మను అప్పుడే పంపించివేస్తున్నందుకు!

ఇంతలో మైకులో అనౌన్సర్ గొంతు... రైలు బయలుదేరుటకు సిద్ధంగా వుందని!

తదేకంగా కొడుకు ముఖం వంకే చూస్తున్నారు పార్వతమ్మ మళ్లీ చూస్తానో లేదో అన్నట్లుగా. మనసుకు స్వాంతన చేకూర్చే మాటలూ మధ్య మధ్య చెబుతున్నారు.

రైలు భారంగా కదిలింది.

'ఎల్లుండే వెళ్లి అపర్ణను తెచ్చుకో!' మరోమారు చెప్పారు పార్వతమ్మ. అప్పటికి ఆరోసారి ఆవిడ అలా చెప్పడం!

మౌనంగా తలూపాడు రఘురామ్ భారమైన మనసుతో.

రైలు నెమ్మదిగా వేగాన్ని అందుకుంటోంది.

వెళుతోన్న రైలువంక తదేక దృష్టితో చూస్తూ నిలుచున్న కొడుకుని కన్నీటి తెరల వెనుక చూస్తూ - 'మీరిద్దరూ సుఖంగా వుండడమే నాకు కావలసింది నాన్నా!' - మనసారా తలచింది పార్వతమ్మ మాతృహృదయం!

అమ్మ మనసు రఘురామ్‌కు పూర్తిగా తెలుసు.

జరిగింది ఇది!

జరిగిన దానిలో ఎవరి తప్పయినా ఉన్నట్లు అనిపించదు రఘురామ్‌కు. అవగాహనాలోపం, అహం, లౌక్యం కొరవడడం వల్ల కలిగే అపోహలు వ్యక్తుల జీవితాల్ని ఎంత దుర్భరం చేస్తాయో కదా, మానసికంగా వ్యక్తిని ఎంత కృంగదీస్తాయో కదా అనుకున్నాడు రఘురామ్. గతాన్ని తలచుకుని పరిపరి విధాల ఆలోచనలతో ఏ రాత్రికో నిద్రలోకి ఒరిగాడు.

'వెరిగుడ్, చక్కని ముగింపు!' - మెచ్చుకున్నారు ఎడిటర్‌గారు.

'రఘురామ్ సున్నిత మనస్కులు. చక్కగా స్పందిస్తారు!' వంత పాడాడు గోపీనాథ్ తన కథలో రఘురామ్ చేసిన మార్పు చూసి.

వారి ప్రశంసలు రఘురామ్‌కు ఆనందాన్నివ్వలేదు.

ఎడిటర్ గారి కేబిన్ నుంచి వెలుపలికి వస్తున్న అతనికి ఆ సమయంలో అనిపించింది -

'కథను పరిష్కరించగలనే కాని నా జీవిత కథ దిశను మార్చుకోగల శక్తి నిజానికి నాలో ఎక్కడిది? వ్యక్తులు పాత్రల వంటి వారు కాదు కదా, నా మాట వినరు కదా?' అని. ●